

## దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం


### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

4 లో..

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 23 : సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు.





- కిలో ధర రూ 350, 370
- ఒక్క వారంలోనే రూ.45 దాకా పెరిగిన ధర
- పెళ్లిళ్లు, పండుగలతో చికెన్‌కు భారీ డిమాండ్
- కోళ్లు బరువు పెరగకపోవడంతో తగ్గిన సరఫరా
- ఎగుమతుల్లేక తగ్గిన గుడ్డు ధర.. డజను రూ.60

# కొండెక్కిన కోడి

హైదరాబాద్, మార్చి 23

రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయిలో కిలో చికెన్ ధర రూ.350-370కు చేరింది. చికెన్ ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటి సారి అని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఆదివారం(15వ తేదీన) కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.325 ఉండగా.. ఇప్పుడు రూ.370కి చేరింది. అంటే.. వారంలోనే రూ.45 వరకు పెరిగింది. విత్ స్కిన్ చికెన్ (డ్రెస్డ్ చికెన్) కిలో రూ.320 పలకగా, లైవ్ చికెన్ రూ.210-220 మధ్య విక్రయించారు.నిజామాబాద్‌లో ఏకంగా కిలో ధర రూ. 400 పలికింది. ఇక బోన్‌లట?స చికెన్ కిలో రూ.700పైనే చెబుతున్నారు. వాస్తవానికి కొంతకాలంగా పెరుగుతూ వచ్చిన చికెన్ ధరలు... ఇటీవల మరింత వేగంగా పెరిగాయి. పంచాయతీ ఎన్నికలు, సమ్మక్క-సారక్క జాతర, ఆ తర్వాత మునిసిపాలిటీ ఎన్నికల ప్రభావానికితోడు పెళ్లిళ్ల సీజన్, రంజాన్ పండుగ నేపథ్యంలో చికెన్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సరఫరా తగ్గిపోవడంతో కిలో రూ.250గా ఉన్న ధర.. పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు కొన్ని రోజులుగా వాతావరణ అసమతుల్యత వల్ల కూడా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోయాయి. ఫామ్‌ల వద్దే కాకుండా, షాపులకు చేరిన తర్వాత కూడా కోళ్లు మరణిస్తుండటం పరిస్థితిని క్లిష్టంగా మార్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా కోడి పిల్లలను తెచ్చి పెంచుదామనుకునే రైతులు కూడా వెనుకడుగు వేస్తున్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఎస్-న్యాబ్, సిసిఎస్, సదాశివపేట పోలీసుల సంయుక్త ఆపరేషన్లో సుమారు

2.86-కోట్ల విలువ గల 572 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం.

3- అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్. 1-కియా సోనేట్ కారు

MH31EC0998, డిసియం వీన45ఇూ4313, 286-గంజాయి ప్యాకెట్లు సీజ్

కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

5 లో..



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాప్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ఈ రోజు తేది: 23.03.2026 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట..

## భారతదేశ అమరవీరుల దినోత్సవం సందర్భముగా అమరజీవి భగత్ సింగ్ జీవిత చరిత్ర



కల్హేర్23 మార్చి. (ప్రజా జ్యోతి): సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రలో భారతదేశ స్వతంత్రం స్వతంత్రం కొరకు తన ప్రాణాలను తృణప్రాయారణంగా అర్పించిన మహా అమరుడు భగత్‌సింగ్ జీవితం ఒక చిన్న వయసులోనే మొదలైన గొప్ప విప్లవ గాథ. ఆయన కథని జననం నుంచి త్యాగం వరకు క్రమంగా చూద్దాం..

మిగతా 2లో...

# భారతదేశ అమరవీరుల దినోత్సవం సందర్భముగా అమరజీవి భగత్ సింగ్ జీవిత చరిత్ర



**కల్హే ర్. 23. మార్చి. (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రలో భారతదేశ స్వతంత్రం స్వతంత్రం కొరకు తన ప్రాణాలను తృణప్రాయారణంగా అర్పించిన మహా అమరుడు భగత్‌సింగ్ జీవితం ఒక చిన్న వయసులోనే మొదలైన గొప్ప విప్లవ గాథ. ఆయన కథని జననం నుంచి త్యాగం వరకు క్రమంగా చూద్దాం..జననం, కుటుంబం, చిన్ననాటిభగత్‌సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లోని లయల్‌పూర్ జిల్లా బంగా గ్రామంలో (ఈరోజు పాకిస్థాన్‌లో) జన్మించాడు. ఆయన తండ్రి కిషన్ సింగ్, మామ అజిత్ సింగ్ ఇద్దరూ స్వాతంత్ర్య ఉద్యమకారులు కావడంతో ఇంట్లోనే దేశభక్తి వాతావరణం ఉండేది. 1919లో జరిగిన జలియన్‌వాలా బాగ్ నరమేధం ఆయన చిన్న మనసుకు గట్టి దెబ్బ కొట్టింది; ఆ ఘటన తర్వాత బ్రిటిష్‌లను దేశం నుంచి తరిమేయాలనే సంకల్పం ఇంకా బలపడింది. భగత్ సింగ్ .విద్య, దేశభక్తి వైపు మలుపులాహోర్‌లోని నేషనల్ కాలేజీలో చదువుతున్న రోజుల్లో ఆయన విప్లవ ఆలోచనలతో, సామాజిక న్యాయం భావాలతో మరింతగా మమేకమయ్యాడు. మహాత్మా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ, తర్వాత చౌరి చౌరా ఘటన తర్వాత గాంధీ ఉద్యమం విరమించడంతో ఆయనకు విప్లవ మార్గం అవసరం అని అనిపించింది. ఇంట్లో పెళ్లి ఒత్తిడి రావడంతో "నా జీవిత లక్ష్యం దేశ స్వాతంత్ర్యం; గృహసుఖాలు నాకుఅవసరంలేదు"అనిఒకలేఖ రాసి ఇల్లు విడిచిపెట్టాడు..విప్లవ సంస్థలు, సిద్ధాంతాలుభగత్‌సింగ్ హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ (హస్ర ) లో చేరి, యువ విప్లవకారుల ప్రధాన నాయకుడిగా ఎదిగాడు. విప్లవం అంటే కేవలం బాంబు, తుపాకీ కాదని; సమానత్వం, దోపిడీ లేని సమాజాన్ని నిర్మించే ఆలోచనల మార్పు కావాలని ఆయన నమ్మకం. మార్క్సిజం, సోషలిజం పుస్తకాలు విస్తృతంగా చదివి, భారత భవిష్యత్తు గురించి తాత్వికస్థాయిలో ఆలోచించాడు. వాల్ పెయింటింగ్ ఇన్ రివాల్సర్ , హిమాచల్ ప్రదేశ్ , దీపిక్ట్స్ భగత్ సింగ్ ఇన్ ఏ ఫెడోరా ఎగైనెస్ట్ ది ఇండియన్ ఫ్లాగ్ , విత్ ఏ హిందీ క్కుపోతే అట్రిబ్యుటెడ్ టొ హిం బీలో .లాలా లజపత్‌రాయ్‌కి ప్రతీకారం -- సాండర్స్ హత్య1928లో సైమన్ కమిషన్‌కి వ్యతిరేకంగా లాహోర్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో బ్రిటిష్ పోలీసులు లాలా లజపత్ రాయ్‌పై క్రూరంగా లాఠీ దాడి చేసి, కొద్ది రోజుల తర్వాత ఆయన మరణించారు.. "లాఠీ దెబ్బలు నా శరీరంపై పడలేదు, భారత హృదయంపై పడ్డాయి" అన్న లాలాజీ మాటలు భగత్‌సింగ్‌ను బాగా కదిలించాయి. లాయిడ్ హత్య చేయాలనుకుని వెళ్లిన భగత్‌సింగ్ బృందం, పొరబాటున పోలీసు అధికారి జాన్ సాండర్స్‌ను 1928 డిసెంబర్‌లో కాల్చి చంపింది.తర్వాత అతను మారువేషంలో లాహోర్‌ని విడిచి దూరమయ్యాడు; ఈ ఘటనతో ఆయన పేరు దేశవ్యాప్తంగా. 1927.అసెంబ్లీ బాంబు సంఘటన1929 ఏప్రిల్ 8న ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బ్రిటిషులు తీసుకురాబోయే కఠిన చట్టాలకు వ్యతిరేకంగా నిరసనగా భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్‌తో కలిసి బాంబులు విసిరారు.. "విప్లవం జిందాబాద్" అనే నినాదం వినిపిస్తూ, బాంబులు పేలేలా చూసినా, ఉద్దేశపూర్వకంగా ఎవరినీ చంపకుండా, కేవలం దృష్టి ఆకర్షించేలా తక్కువ శక్తి ఉన్న బాంబులను వేసారు. వెంటనే అక్కడే తాము లొంగిపోయి అరెస్టు అయ్యారు, ఎందుకంటే ఆయన లక్ష్యం తన ఆలోచనలను కోర్టు ద్వారా జనాల్లోకి తీసుకెళ్లడమే. హుంజర్ స్ట్రైక్ పోస్టర్ ఫీచరింగ్ స్ . భగత్ సింగ్ అండ్ బి . కే . దత్త విత్ ది టెక్స్ట్ "స్టారవింగ్ టొ డెత్ ఫర్ కాంట్రీజీ హానర్ ."జైలు జీవితం, నిరాహార దీక్షలాహోర్ జైలులో ఉన్న భగత్‌సింగ్, ఇతర రాజకీయ ఖైదీలకు కూడా గౌరవం ఇవ్వాలని, జైలులోని దారుణ పరిస్థితులు మార్చాలని డిమాండ్ చేస్తూ దీర్ఘకాల నిరాహార దీక్షకు దిగాడు. రాజకీయ ఖైదీలకు పుస్తకాలు, వార్తాపత్రికలు, మెరుగైన ఆహారం, బట్టలు ఇవ్వాలి, కూలి పనులు బలవంతంగా చేయించకూడదన్నది వారి ప్రధాన డిమాండ్. ఈ నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి, ఆయనను "ఆలోచనలు కలిగినవిప్లవకారుడు" గా ప్రజలమందుకొచ్చేలా చేసింది. "నేనుఎందుకునాస్తికుడినయ్యాను"- ఆలోచనల లోతుజైలు రోజుల్లో భగత్‌సింగ్ "నేను ఎందుకు నాస్తికుడినయ్యాను" అనే ప్రసిద్ధ వ్యాసం రాశాడు, అందులో దేవుడిపై భక్తి కన్నా మనుషుల బాధ్యత, చైతన్యం ముఖ్యమని తన వాదనను వివరించాడు. శాసనసభలో బాంబు విసిరినట్టు, సాండర్స్ హత్యలాంటివి వ్యక్తిగత ద్వేషం వల్ల కాదు; బ్రిటిష్



సామ్రాజ్యాన్ని కుదిపే రాజకీయ చర్యలేనని కోర్టులో స్పష్టంగా చెప్పాడు. డైలి మీలాప్ పోస్టర్ ఫ్రమ్ అక్టోబర్ 9, 1930, డీటెయిలింగ్ ది లేహోరే కన్సిరేసీ కేసు జడ్జిమెంట్ విత్ పోర్త్రైట్స్ అండ్ సెంటెన్సస్ అఫ్ ఇండివిడ్యుఅల్స్ ఇన్వొల్వెడ్ .లాహోర్ కుట్ర కేసు, మరణదండనసాండర్స్ హత్య, విప్లవ సంస్థల కార్యకలాపాలపై విచారణ జరిపిన బ్రిటిష్ ప్రభుత్వం భగత్‌సింగ్, రాజ్గురు, సుఖ్‌దేవ్‌లపై "లాహోర్ కుట్ర కేసు" పెట్టింది. విచారణ తర్వాత ముగ్గురికీ ఉరి శిక్ష విధించారు; దేశమంతా క్షమాభిక్ష కోరుతూ పోరాటం చేసినా బ్రిటిష్ ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. మార్చి 23 రాత్రి లాహోర్ జైలులో ఈ ముగ్గురినీ ముందే శిక్ష విధించిన సమయానికి కొద్దిసేపు ముందుగానే రహస్యంగా ఉరి తీయించారు. భగత్ సింగ్ డెత్ సర్టిఫికెట్ , కన్ఫర్మింగ్ హిస్ ఎగ్జిక్యూషన్ బై హంగింగ్ ఆట్ లేహోరే సెంట్రల్ జైలు ఆన్ మార్చి 23, 1931.మరణానంతర గౌరవం, వారసత్వం23 ఏళ్ల వయసులోనే నవ్వుతూ ఉరితాడిని ముద్దాడిన వీరుడిగా భగత్‌సింగ్ పేరు దేశ చరిత్రలో చిరస్మరణీయం అయింది. ఆయనను "షహీద్ భగత్‌సింగ్" అని సంబోధిస్తూ, ప్రతి ఏడాది మార్చి 23న దేశవ్యాప్తంగా ఆయనతో పాటు రాజ్గురు, సుఖ్‌దేవ్ త్యాగాలను స్మరించుకుంటారు.భగత్‌సింగ్ విప్లవం అంటే హింస కాదు, అన్యాయ నిర్మూలన కోసం సమాజాన్ని మళ్లీ మలచే ఆలోచనా ఉద్యమమని చెప్పిన సందేశం ఇప్పటికీ భారత యువతకు ప్రేరణగా నిలిచింది భగత్ సింగ్ , రాజగురు , అండ్ సుఖీదేవ్ హోల్డింగ్ హాండ్స్ విత్ రైజడ్ ఫిష్ట్స్ అండ్ అదోరనెద్ విత్ గార్లండ్స్ నియర్ హుస్సేనివాలా ఆట్ ది ఇండియా –పాకిస్థాన్ బోర్డర్ .ముఖ్య ఘట్టాలు -- సారాంశ పట్టికఇంకా భాగాలవారీగా, ఉదాహరణకు ఆయన రచనలు, ప్రసంగాలు, లేదా ఆయనపై వచ్చిన సినిమాల గురించి కూడా తెలుసుకోవాలని వీటి భారత దేశ యువత దేశ స్వతంత్రం కొరకు ప్రాణాలు పెంచిన భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకు ని మించిన అభిప్రాయాలు సూత్రాలను అనుసరించాలని దేశం కొరకు ఎలాంటి వివాలు అనుసరించారు భగత్ సింగ్ సద్గురు షైయెబ్ ఖాన్ వంటి మహానాయకుల ద్వారా తెలుసుకోవచ్చా అని: భగత్ సింగ్ విస్తృతంగా పాశ్చాత్య, రష్యన్ ఆలోచనలు చదివి మార్క్సిజం, సోషలిజం, అరాజకత్వం వైపు మొగ్గు చూపాడు. ఆయన చదివిన పుస్తకాలు, ఆలోచనలు ఆయన విప్లవ సిద్ధాంతాలకు మూలం. చదివిన ప్రధాన పుస్తకాలుకార్ల్ మార్క్స్, ఫ్రెడ్రిచ్ ఏంజిల్స్ ప్రధాన రచనలు; వీటి ద్వారా కేపిటలిజం విమర్శ చేసి సామ్యవాదాన్ని అర్థం చేసుకున్నాడు. వ్లాదిమిర్ లెనిన్, లియాన్ ట్రాట్స్కీ రచనలు -- సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ వ్యవస్థకు పరాకాష్ట అని లెనిన్ రచనలు జైలు నోట్‌బుక్‌లో ఉపయోగించాడు. మిఖాయిల్ బకునిన్ వంటి అరాజకవాదులు, క్లారా జెట్కిన్ రాసిన లెనిన్ జీవిత చరిత్ర ("రేమినిస్కిన్సెస్అఫ్‌లెనిన్")ఉరితీయేముందుదీన్నిచదువుతున్నాడ చివరికోరికలోచెప్పాడు. ప్రభావితం చేసిన ఆలోచనలుసోషలిజం, మార్క్సిజం: అసమానతలు లేని సమాజం, పాశ్చాత్య అరాజకవాదాల ప్రభావంతో విప్లవం ఆలోచనల మార్పు అని నమ్మాడు. విప్లవం అంటే బాంబులు కాదు, కానికరం లేని విమర్శ, స్వతంత్ర ఆలోచనలు; మానవ బాధ్యత ముఖ్యమని రాశాడు. దేవుడు, మతాలు వద్దు: "నేను ఎందుకు నాస్తికుడినయ్యాను" వ్యాసంలో శాస్త్రీయ దృక్పథం, అనాగరిక ఆలోచనలు వద్దని వాదించాడు.. ప్రతి భారతీయ గుండెలలో నిలిచిన మహానీయుడు అమర జీవి భగత్ సింగ్ ప్రతి ఒక్క యువత భగత్ సింగ్. రాజ్ గురు సుఖదేవ్. లాంటి అమర వీరులు తాగేయాలను మరువకూడదు అని సత్ప్రవర్తన సన్మార్గం ఎదురుద్దీ నిలబడే గుణం కేవలం యువతకే సాధ్యమైంది కావున దేశానికి సాధ్యమైనంత వరకు సేవ చేయాలని పుస్తకాల ద్వారా తెలిసిన జ్ఞానాన్ని అందిస్తున్న వక్త సారాంశం. సారాంశంలో ఏమైనా తప్పులు ఉంటే క్షమించి సవరించుకోగలరని మనవి.




# బూరుగుపల్లి లో రక్తదాన శిబిరం నిర్వహించిన సర్పంచ్ సాయిలు





**హవెలిఘనపూర్ (ప్రజాజ్యోతి) మార్చి 23:** మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో మైత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన చెవ్వ శరత్ బాబు కుమార్తె కీర్తన గత 28 రోజులుగా హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆమెకు సహాయార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు, వివిధ గ్రామాల యువకులు, మైత్రి బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ముందస్తు క్రికెట్ టోర్నమెంట్

**క్రికెట్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాస్**




**కొండాపూర్ ప్రజా జ్యోతి :** బాబా సాహెబ్ అంబేద్కర్ సందర్భంగా ముందస్తుగా మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ను గ్రామ సర్పంచ్ గడిల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, అలాగే నూతనంగా ఏర్పాటుచేసిన సంఘం లెటర్ ప్యాడ్ ను, క్రికెట్ టోర్నమెంటు యొక్క నమూనా పత్రాన్ని సోమవారం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ సర్పంచ్ తో కలిసి ఆవిష్కరణ చేశారు.క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన గ్రామ సర్పంచ్ గడిల శ్రీనివాస్ గౌడ్ కి అంబేద్కర్ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ తేదీలు. ఏప్రిల్ 11,12 న ప్రారంభం.



## ఎమ్మెల్యే సహకారంతో 3 లక్షలు మంజూరు

**-సీసీ పనులు ప్రారంభించిన సర్పంచ్ సంఘమేశ్వర్**



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 23 :**
సిసి రోడ్ల నిర్మాణానికి 3 లక్షలు మంజూరు చేయించిన నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి కి రాంపూర్ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలం లోని రాంపూర్ గ్రామంలో సోమవారం నాడు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైనా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల కు అతితంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచయ్య, వార్డు సభ్యులు బాలమణి, మంగమ్మ ,సాయిలు, రాందాస్, నాగేందర్ నాయకులు గురు ప్రసాద్ ప్రశాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో యువత ముందుండాలి

**- క్రీడలతోనే యువతకు ఆరోగ్యం- సర్పంచ్ రాము యాదవ్**



**మనోహరాబాద్, మార్చ్ 23 ( ప్రజా జ్యోతి):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో యువత క్రీడల్లో ముందుండాలని సర్పం.చ్ రాము యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్టు నూకల శ్రీకాంత్ యాదవ్, తన సొంత ఖర్చుతో యువకులకు క్రికెట్ కిట్టు గ్రామ సర్పంచ్ రాము యాదవ్ చేతులమీదుగా అందజేశారు. నూతన శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలతో యువకులకు ఎంతో ఆరోగ్యం అని అందుకని క్రీడల్లో ముందు ఉంటే యువత గ్రామానికి ఆదర్శంగా ఉంటూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆటల పోటీల్లో పాల్గొని గ్రామానికి క్రీడల్లో మేమున్న అనే పేరు తీసుకురావాలని యువకులను ఉద్దేశించి మాట్లాడారు

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు హెల్మ భాస్కర్, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్, తుడి బాబు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జల్లి కుమార్, బద్రీ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడు బిల్లులకు క్యాబినెట్ ఆమోదం అందులో గిగ్ వర్కర్ల బిల్లు ఆమోదించిన కు ధన్యవాదాలు

**కల్హేర్. 23. మార్చి.** ప్రజాజ్యోతి:రాష్ట్రఅసెంబ్లీలోప్రవేశపెట్టనున్న7బిల్లులన క్యాబినెట్ ఆమోదించింది. తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల జీతాల నుంచి 10-15% కట్ చేసి పేరెంట్స్ ఖాతాల్లో జమచేసే బిల్లు, విద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల నిరోధక బిల్లు, గిగ్ వర్కర్ల బిల్లు, అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు తదితరాలను అప్రూవ్ చేసింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాలపై ఉపముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసింది.



# టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 23:**
శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ టీపీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ను ఆమె నివాసంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సుహాసిని రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.నాయకులు స్వర్ణ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకే అందజేశారు.అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా



పార్టీ బలోపేతం, మహిళల పాత్ర,భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు.టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణ, నాయకుల ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలుపుతూ,పార్టీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు.

# దొంతి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 23:**
శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి దొంతి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయబడింది.గ్రామానికి చెందిన జయప్రద తండ్రి లక్ష్మీ నరసయ్య,చిన్నగారి పెద్ద కృష్ణ,తండ్రి రాములు లకు గ్రామ కమిటీ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త,శివ్వంపేట మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అందే ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.బాధితుల కోసం నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయమని తెలిపారు.దొంతి గ్రామ భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున



ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీకుమార్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొదస్ స్వామి,తుడుంరాములు,చాకలిదశరథ,మంగలిశ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాటంలో భావి తరాలకు దిక్సూచి భగత్ సింగ్

**కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య**

**కొండాపూర్ ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలో గల సిపిఎం పార్టీ కార్యాలయం లో సీపీఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలి భాగంగా రాజయ్య మాట్లాడుతూభగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాటంలో భావి తరాలకు దిక్సూచిగా నిలిచిన భగత్ సింగ్అన్నారు. ఈరోజు స్థానిక సిపిఎం ఆఫీసులో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ల 95 వర్ధంతి సందర్భంగా వాళ్ళ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.భగత్ సింగ్ జ్వలించే నిప్పు కణిక అన్నారు. కేవలం 23 ఏళ్ల వయస్సులోనే నవ్వుతూ ఉరి కొయ్యను ముద్దాడారన్నారు. చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడనీ ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక



బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భగత్ సింగ్ భావించాడన్నారు. భగత్ సింగ్. స్వాతంత్ర్యం అంటే అధికార మార్పిడి కాదని ఒక మనిషిని ఇంకో మనిషి, ఒక జాతిని ఇంకో జాతి దోపిడీ చేసే వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడమేనన్నాడు. అమెరికా ఉద్వాన్మాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీసభ్యులు బాబురావు ఆసిఫ్ అలీ నాయకులు అనిల్ వెంకన్న అంజయ్య కిషన్ రవి తది తరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం కుటుంబంతో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి

**సిర్గాపూర్ మార్చ్ 23(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామనికి చెందిన గ్రామ వాటర్ మెన్ బాలయ్య సోమవారం తన కుటుంబంతో కలిసి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామ వాటర్ మెన్ బాలయ్యకు గత నాలుగు నెలల నుండి జీతం రావడం లేదని, దానికి కారణం తమ గ్రామ సర్పంచ్ తనపై రాజకీయ వివక్ష చూపుతూ... సంతకాలు పెట్టకుండా తమను పస్తులుంచుతున్నాడని, వెంటనే



వేతనం చెల్లించకపోతే తన కుటుంబంతో సహా ఎంపీడీవో కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో శారద దేవి, ఎంపీవో బ్రహ్మయ్య, బాధితుడు బాలయ్యకు త్వరలోనే వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మరువలేనిది' అనిల్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు

**కల్హేర్. 23. మార్చి ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండలం. మరియు పరిసర గ్రామాలలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహి.బీబీపేట్ గ్రామంలో సోమవారం షహీద్ దివస్ సందర్భంగా మహంకాళీ యువజన సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లను స్మరించుకున్నారు. ఈ మేరకు వారికి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రశేఖర్, అశోక్, భాస్కర్, సాయి కుమార్, సంజీవ రెడ్డి, బీరేంద్ర పాల్గొన్నారు.




# జాతీయ రహదారిపై 161 ప్రమాదం శత్రగాత్రులకు నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలింపు

**కల్హేర్.23.మార్చి. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైననిజాంపేట్ జాతీయ రహదారి 161పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. నిజాంపేట్ బస్టాండ్ కూడలి నుంచి మునిగేపల్లి ముత్యాల పోచమ్మ జాతరకు వెళ్తుండగా, వీరి ద్విచక్ర వాహనానికి పంది అడ్డు వచ్చింది. దీంతో బైక్ స్కిడ్ అయి కిందపడటంతో మహిళలకు స్వల్ప గాయాలయ్యా యి. స్థానికులు బాధితులను పీహెచ్సీకి తరలించారు. ఒకరి పరిస్థితి దృష్ట్యా మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగిస్తున్న రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయంటే ప్రజల్లో చైతన్యం చాలా తక్కువ ఉందని కావున తమ కుటుంబం ఇచ్చిన మాతుందని



గమనించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎవరికి వారే తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు జరగవు. అని స్థానికులు తెలుపుచున్నారు.

# శివ్వంపేట లో ముగ్గురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 23:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందింది. మెతుకు మంజులకు రూ. 60,000,శేషాని శ్రావణికి రూ. 37,000,వంజరి గణేష్‌కు రూ. 20,000 మేర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. నర్సాపూర్ లో గల సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరిగింది,ఈ ఆర్థిక సహాయం వారికి వైద్య,ఇతర అత్యవసర అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు



తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పేద ప్రజలకు ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,వారాల గణేష్,లక్ష్మీకాంతం,కమలయ్య గారి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన అభినందనలు తెలిపిన రాగి రాములు

**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 23 :** మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు రామాయంపేట మండలం నుండి రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు ఎంపీ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు రామాయంపేట మండలానికి కాకుండా మెదక్ జిల్లా కూడా ప్రజల కోసం అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి అనేక సమస్యలపై పరిష్కారాలు చూపుతున్న మాధవనేని రఘునందన్ రావు గారికి రామాయంపేట ప్రజల తరపున



మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు ఇకముందు కూడా పేట మండలం కొరకు జిల్లా కొరకు ప్రజలకు కావలసిన అన్ని పనులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు అని తెలిపారు.

# దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 23 :** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించా లని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహిం చనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో గ్రంథాలయ ఏర్పాటుకు సహకారం కోరిన యువకుడు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 23:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు గ్రామ ప్రజలు ముందుకు రావాలని గ్రామ వాసి అసిఫుద్దిన్ సోమవారం ప్రజాజ్యోతి విలేకరులతో మాట్లాడుతూ,, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా విద్యా వనరులు పెంపొందించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు,యువతకు విస్తృతంగా ఉపయోగం కలుగుతుందని తెలిపారు. పుస్తకాల ద్వారా జ్ఞానం పెంపొందించుకోవడానికి,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి,అలాగే సాధారణ పఠన అలవాటు పెంపొందించేందుకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరమని వివరించారు.ప్రస్తుతం గ్రామాల్లో డిజిటల్ యుగం పెరుగుతున్నప్పటికీ పుస్తకాల పఠనం ప్రాముఖ్యత తగ్గకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.గ్రామంలో ఒక సక్రమమైన గ్రంథాలయం ఉంటే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి,వారి భవిష్యత్తుకు దోహదపడుతుందని తెలిపారు.గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రంథాలయం ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందని,ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైన స్థలం,పుస్తకాలు,ఫర్నిచర్ వంటి అంశాలలో గ్రామస్థులు ముందుకు వచ్చి సహాయం చేస్తే త్వరలోనే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి దిశగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని,గ్రంథాలయం ఏర్పాటు ఆ దిశగా ఒక కీలక అడుగుగా నిలుస్తుందని అసిఫుద్దిన్ అన్నారు. గ్రామంలోని యువత,పెద్దలు,దాతలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రజావాణిలో 49 దరఖాస్తులు స్వీకరణ



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మార్చి 23 : ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి లో అందిన ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీ తనంతో సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వినిపించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాలవర్షంతో రైతులకు, ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం

**బయ్యారం,,మార్చి 23. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో రాళ్ల వర్షం కురవడంతో వరి, మామిడి,మొక్కజొన్న పంట నేలవాలి తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు.నామాలపాడు,కొత్తపేట పంచాయతీ పరిధిలో చిన్న తరహా ఇటుక బట్టీల కల్లాలలోని ఇటుక తడిసి ముద్దయినట్లు వాపోయారు.ఈ అకాల వర్షంతో ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జాటోత్ హుస్సేన్ నాయక్ కుటుంబానికి పరామర్శ

**బయ్యారం,,మార్చి 22 ప్రజా జ్యోతి:**
జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ ఇటీవల మరణించగా ఆదివారం వారి నివాసానికి (మచ్చర్ల) వెళ్లిన మంత్రి సీతక్క,సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, కోయగూడెం సర్పంచ్ లింగా నాయక్,సపత్ రాందాస్ నాయక్, లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ఈ దుఃఖ సమయంలో అత్యంత స్థైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఎల్టి రాక్ స్టార్ యూత్ ఆర్థిక సాయం

**మరిపెడ,మార్చి23(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండలంలోని లచ్యా తండాకు చెందిన గుగులోత్ బాలాజీ ఇటీవల మృతి చెందగా,ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎల్టి రాక్ స్టార్ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు.నిరుపేద కుటుంబానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో యువత రూ.35 వేల నగదును సమకూర్చి అందజేశారు.ఈ నగదును ఆదివారం రాత్రి మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు, సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎల్టి రాక్ స్టార్ యూత్ సభ్యులను ఎస్ఐ అభినందించారు.సహాయం అందించినందుకు మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**ఎస్-న్యాబ్, సిసిఎస్, సదాశివపేట పోలీసుల సంయుక్త ఆపరేషన్లో సుమారు**
**2.86-కోట్ల విలువ గల 572 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం.**
**3- అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్. 1-కియా సోనేట్ కారు**
**MH31EC0998, డిసియం వీఎ45బూ4313, 286-గంజాయి ప్యాకెట్లు సీజ్**
**కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ఈ రోజు తేది: 23.03.2026 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు సదాశివపేట బైపాస్ రోడ్డు లో సంగారెడ్డి వైపు నుండి వస్తున్న కియా సోనేట్ కారు వీఎ31ఈజ0998, డిసియం వీఎ45బూ4313, గల వాటిని తనిఖీ నిర్వహించగా డిసియంలో 286-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు 2.86 కోట్ల రూపాయలు ఉంటుంది. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, క్రైమ్ నెంబర్ 151/2026 సదాశివపేట పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుంది అన్నారు. నిందితుల వివరాలు: అరెస్టు చేసిన నిందితులు: 1-పింకు, 2-పప్పు దలాయి, 3-నారాయణ ప్రసాద్ బెహ్రాజిల్లాలో మాదక



ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా నా-ఛీఫ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సిబ్బంది, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సదాశివపేట ఇన్స్పెక్టర్ వెంకటేశం, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# మండల అభివృద్ధికి సహకరించాలి - జిల్లా కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**- పులిమామిడి నవీన్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 23:**
శివ్వంపేట మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో కలిసి సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్‌కు పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శివ్వంపేట మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు.మండల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని నవీన్ గుప్తా కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం అవసరమని నాయకులు పేర్కొన్నారు.ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై కూడా చర్చించినట్లు వారు తెలిపారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్,కమలయ్య గారి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# తూప్రాన్‌లో వ్యాపారులకు కమిషనర్ కీలక ప్రకటన

**-మార్చి 31లోపు ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి-ఆలస్యం చేస్తే భారీ జరిమానా ఖాయం**






**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 23:**
తూప్రాన్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టబడింది. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజని రవేందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశి రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూతూప్రాన్ వ్యాపారులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.మార్చి 31లోపు ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకుంటే జీరో పెనాల్టీ ఉంటుందని,ఆలస్యం చేస్తే భారీ జరిమానాలు తప్పవన్నారు.ఏప్రిల్ నుండి జూన్ వరకు 25% పెనాల్టీ,జూలై నుండి సెప్టెంబర్ వరకు 50% పెనాల్టీ ఉంటుందన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రతి వ్యాపారి సహకారం అవసరం అని కమిషనర్ పిలుపునిచ్చారు.